# “పాత, క్రొత్త సంగతులు”

## చదువుటకు నియమించినవి #23

VI. మూడవ పస్కా నుండి యేసు బేతనియకు వచ్చువరకు (కొనసాగింది).
  N. తరువాత యూదయ పరిచర్య (కొనసాగింది).
    6. యేసు, జనసమూహము (లూకా 12:1, 13, 54; 13:1) (కొనసాగింది).
      బి. భౌతికవాదముపై బోధ (లూకా 12:13–34).
      సి. జాగ్రత్తను గూర్చిన బోధ (లూకా 12:35–48).
      డి. రాబోయే విపత్తును గూర్చిన ఉపదేశం (లూకా 12:49–59).
      ఇ. మారుమనస్సు మీద ఉపదేశం (లూకా 13:1–9).
    7. ప్రభువైన యేసు – రోగియైన స్త్రీ (సబ్బాతు వివాదం) (లూకా 13:10–21).
  O. దేవాలయ ప్రతిష్ఠపండుగ (లూకా 13:22; యోహాను 10:22).
    1. తన శత్రువులతో కొనసాగిన సంఘర్షణ (యోహాను 10:23–30).
    2. ఆయనను చంపుటకు కొనసాగిన ప్రయత్నాలు (యోహాను 10:31–39).
  P. పెరయా ప్రాంతపు పరిచర్య.
    1. యోర్దాను అవతల ప్రభువు పరిచర్య (మత్తయి 19:1, 2; మార్కు 10:1; యోహాను 10:40–42).
    2. ప్రభువును ప్రశ్నించారు, హెచ్చరించారు (లూకా 13:23–35).

### పరిచయం

ఈ పాఠంలో, పాలస్తీనా అన్ని భాగాలలో క్రీస్తు ముగింపు పరిచర్య సర్వేను కొనసాగించుదాం. తరువాతి యూదయ పరిచర్యను ముగించుతూ, ప్రభువును ఆలయ ప్రతిష్ఠ పండుగలో చూద్దాం, తదుపరి ఆయన పెరయలోని పరిచర్యను కూడ చూద్దాం.

శత్రువుల ద్వేషం అధికమైనప్పుడు క్రీస్తుకు తన శిష్యులకు బోధించవలసిన ప్రయాస మరింత ఎక్కువైంది. వారు ఎరుగవలసిన సంగతులను ఆయన వారికి తెలుపుతున్నారు (లూకా 12:22 చూడు). ఈ సమయంలో వారి బోధనా విస్తృతి, తీక్షణత రెట్టింపు అవుతుంది. సత్యాంశాలు ఒక దానిమీద ఒకటి అందనంత ఎత్తుకు అందుకుంటాయి.

ఈ బోధలో ఎక్కువ భాగం ముందుగా గలిలయలో[1] చెప్పిన సత్యములు తిరిగి చెప్పడమే ఔతుంది. ముందుగా గుర్తించినట్టే, ఆయన శ్రోతలు వేరేవారు గనుక యిది

ఎదురుచూడబడినట్టే జరుగుతుంది. అంతే గాక, ఆయనతో కూడ ప్రయాణం చేసేవారు ఈ విషయాలను మాటిమాటికి వినవలసిన అవసరముంది (మనకు కూడ ఆలాగే అవసరముంది; 2 పేతురు 1:12, 13, 15; 3:1). ఏదియెలాగున్నా, ఇటువంటప్పుడు ఆయన చెప్పిన ఒక భాగం క్రొత్తదే. ఉదాహరణకు, యింతకు ముందు మనము చదువని కొన్ని ఉపమానాలు ఈ భాగంలో ఉన్నాయి.

"పరలోక రాజ్యములో శిష్యుడుగా చేరిన ప్రతి శాస్త్రీయు తన ధననిధిలోనుండి క్రొత్త పదార్థములను, పాత పదార్థములను వెలుపలికి తెచ్చు ఇంటి యజమానుని పోలి యున్నాడ"నే ఉదాహరణ క్రీస్తు ముందుగానే ఉపయోగించారు (మత్తయి 13:52).[2] ఈ పఠనంలో, ప్రభువు తన ధన నిధిలోనుండి "పాత" సత్యాలను "నూతన" సత్యాలను వెలుపలికి తెస్తున్నారు.

## ధనాపేక్షపై పాత, క్రొత్త ఉపదేశము

## (లూకా 12:13-34)

### విన్నపము (13-15 వచనాలు)

ప్రభువు బోధిస్తుండగా (12:1) అంతరాయం కలిగింది. "ఆ జన సమూహములో ఒకడు బోధకుడా, పిత్రార్జితములో నాకు పాలుపంచిపెట్టవలెనని నా సహోదరునితో చెప్పుమని" (13 వ.) ఆయన నడిగాడు. ఆలాటి విషయాలను ఎలా తీర్చాలో ధర్మశాస్త్రం చెప్పింది (ద్వితీయో. 21:15-17). ఈలాటి సందర్భం ఏర్పడినప్పుడు తంటాలు పెట్టడం రబ్బీలకు అలవాటు. క్రీస్తు భౌతిక రాజ్యాన్ని స్థాపించడాన్ని (అనేకులవలె) అతడు ఎదురు చూచాడు. అతని కుటుంబ గొడవలలో త్వరలో కిరీటం ధరింపబోయే రాజు తన పక్షంగా ఉండాలనేది అతని కోర్కెగా ఉంది.

ప్రభువు అతని మందలించారు (14 వ.). తరువాత జనసమూహాన్ని ఆయన యిలా హెచ్చరించారు: "పేరాశ అను ప్రతిదాని విషయములో జాగ్రత్తగా ఉండుడి. ఒకనికి సమృద్ధి కలిగినను వాని జీవమునకు[3] అది ఆధారము కాదు" (15 వ.). "-మీరు ఏ విధమైన లోభమునకు ఎడమియ్యక జాగ్రత్తపడుడి; ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదనెను" (KJV). "పేరాశ" లేక "ధనాపేక్ష" అనేది "ఎక్కువ కావాలనే" గ్రీకు పదం నుండి తర్జుమా చేయబడింది. క్రొత్తనిబంధనలో ఈ పదం ఎల్లప్పుడు చెడు భావంతోనే వ్యవహారమైంది.[4] అనేకులకు యింకా కావాలనే అధిక వాంఛ ఉంటుంది. ఇతరుల మీదకంటే స్వార్థం మీదనే అలాటి వారికి దృష్టి ఉంటుంది. బైబిలు దీనిని "ధనాపేక్ష" అంటూ గట్టిగా ఖండించుతుంది (ఎఫెసీ. 4:19; కొలస్సీ. 3:5; 1 కొరింథీ. 5:11ను చూడు).

### ఒక ఉపమానము (16-21 వచనాలు)

తన ప్రాణము ధన సమృద్ధియందు ఉందని తలంచిన ఒక ధనికుడైన వ్యవసాయ

దారుని ఉపమానాన్ని క్రీస్తు ప్రభువు తెలిపారు (15 వ.); దేవుడు వానిని “వెర్రివాడా” అని పిలిచాడు (20 వ.).[5]

### దృక్పథము (22-34 వచనాలు)

జీవితానికి సరియైన దృక్పథం ఉండాలని వెర్రి ధనవంతుని ఉపమానాన్ని అనుసరించి ప్రభువు ఉపదేశాన్ని సాగించారు. దీనిలో ఎక్కువ భాగం ముందుగా కొండమీద ప్రసంగంలో యివ్వబడింది.[6] అయితే యిక్కడ కొన్ని నూతన విషయాలు యివ్వబడ్డాయి. ఉదాహరణకు, రాజ్యమును వెదకుడని క్రీస్తు తన శ్రోతలను కోరినప్పుడు (31వ వచనమును; మత్తయి 6:33తో పోల్చి చూడు), దేవుడు వారికి రాజ్యము ననుగ్రహించునని రూఢిగా చెప్పారు (32 వ.).[7]

మరల, కొండమీద ప్రసంగంలో, “పరలోకమందు మీకొరకు ధనము కూర్చు కొనుడి” అని ఆయన తన శిష్యులకు తెలిపారు (మత్తయి 6:20ఎ). నేటి భాషలో “పరలోక సంబంధమైన సేవింగ్స్ ఎకౌంట్” ఉంచుకొండి అన్నట్టు. “మీకు కలిగినవాటిని అమ్మి ధర్మము చేయుడి, పాతబడని సంచులను పరలోకమందు అక్షయమైన ధనమును సంపాదించుకొనుడి; అక్కడ దొంగరాదు: చిమ్మెట కొట్టదు” (33 వ.).[8] నీ యింటిలోనికి స్నేహితుడు వచ్చి-చల్లని చెమ్మగా ఉన్న నేలమీద పాడైపోయే వస్తువులు, బట్టలు, ఖరీదైన వస్తువులు వగైరాలను చూస్తే ఎలాగుంటుంది? ఈ వస్తువులన్నీ పొడిగానున్న మిద్దెమీదికి కొనిపోమని చెప్పితే, అతడు నీకు మంచి చేసినట్టు కాదా?[9] “నీ ధనాన్ని నీవు భద్రం చేసికోవాలంటే, వాటిని తరలించుమన్నట్టు క్రీస్తు ప్రభువు తెలిపారు.”

ఎక్కువ ఎక్కువగా వస్తువులను సమకూర్చుకొనే లోకానికి లూకా 12:13-34 పాఠం బహూగా అవసరమైయుంది. “ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదు” అనే ప్రభువు మాటలు మనలో ప్రతి ఒక్కరు మాటిమాటికి వినవలసిన అవసరం ఉంది.[10] దీన్ని గూర్చి ఆలోచించు. ఒక మనుష్యుని జయాపజయాలు అతడు సమకూర్చుకోగలిగిన సొత్తుమీద ఆధారపడియుండవు. “వ్యాపారములో వలె ఒక మనుష్యుని జీవితం వాని వస్తు వాహనములమీద ఆధారపడియుండదు.”[11] ఒకడు ఏమి కలిగియున్నాడు, అతడేమైయున్నాడు అనేదానికి వ్యత్యాసముంది.

## సంసిద్ధత మీద పాత, క్రొత్త ఉపదేశము

## (లూకా 12: 35-48)

### సంసిద్ధత ప్రోత్సహింపబడింది (35-40 వచనాలు)

“పరలోకమందు ధనమును కూర్చు” కొనుటపై ఆయన ఉపదేశాన్ని వెంటాడుతూ, తాను తిరిగి వచ్చునప్పుడు తనతో కూడా పరమునకు వెళ్లునట్టు సిద్ధపడియుండవలెనని క్రీస్తు ప్రభువు తన శిష్యులను ప్రోత్సహించారు: “మీరు అనుకొనని గడియలో మనుష్య

కుమారుడు వచ్చును గనుక మీరును సిద్ధముగా ఉండవలెనని చెప్పెను" (40 వ.).[12]

ఏ సమయములోనైనా సిద్ధంగా ఉండాలన్న సంగతిని నొక్కి పలుకుతూ, క్రీస్తు ప్రభువు ఉదాహరణల పరంపరను ఉపయోగించారు. ఇక్కడ కొందరు నాలుగు వేరైన ఉపమానాలను చూస్తారు:[13] మెలకువగానుండు దాసుల ఉపమానము (36–38 వచనాలు), రాత్రివేళవచ్చు దొంగ (39 వ.),[14] వివేకము గల గృహనిర్వాహకుడు (42–46 వచనాలు). సంగతి తెలిసిన, తెలియని దాసులను గూర్చిన ఉపమానం (47, 48 వచనాలు).

అది ఎప్పుడైనను సరే, తమ యజమానుడు తిరిగి వచ్చే సమయానికి సంసిద్ధులై యుండుట అవసరమని ఈ ఉపమానాల్లో తొలిది నొక్కి పలుకుతుంది.[15] ప్రభువు యిలా అన్నారు: "ప్రభువు వచ్చి యే దాసులు మెలకువగా ఉండుట కనుగొనునో ఆ దాసులు ధన్యులు, అతడు నడుము కట్టుకొని వారిని భోజన పంక్తిని కూర్చుండబెట్టి, తానే వచ్చి వారికి ఉపచారము చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (37 వ.). బానిసల యజమానుడు లేచి "అప్రన్"ను ధరించి బానిసలకు భోజనం వడ్డించడం అనే భావాన్ని క్రీస్తు ప్రభువు శ్రోతలు గ్రహించడం కష్టం – కాని తన్ను సేవించువారికి దేవుడు నమ్మకంగా బహుమానమిస్తాడన్న విషయం ఆశ్చర్యమైన సత్యాన్ని తెలియజేస్తుంది (మత్తయి 25:21; యోహాను 14:1–3; ప్రకటన 21:4లను చూడు).

**బాధ్యత నొక్కి చెప్పబడింది (41–48 వచనాలు)**

దాసులపై క్రీస్తు ఉపదేశము సాధారణమైన వర్తింపుతో కూడిందా లేక ప్రాథమికంగా తన తక్కిన అపొస్తలులకు అది ఉద్దేశింపబడిందా అని పేతురు అబ్బురపడుతున్నాడు (41 వ.). మరియొక దాసుని ఉదాహరణతో ప్రభువు ప్రత్యుత్తర మిచ్చారు.[16] "తన యింటివారి మీద నియమించునట్టి నమ్మకమైన బుద్ధిగల గృహనిర్వాహకుని"కి బాధ్యత అప్పగించి వెళ్లే యజమానుని ఉదాహరణను ఆయన ఈ సారి యిచ్చారు (42 వ.). తన యజమానుడు తిరిగివచ్చువరకు నమ్మకముగా తన బాధ్యతను ఆ గృహనిర్వాహకుడు నెరవేర్చినప్పుడు, అతడు ప్రతిఫలము పొందుతాడని ప్రభువు తెలిపారు (43, 44 వచనాలు). ఒకవైపు, ఒక గృహనిర్వాహకుడు తన అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లయితే, అతడు కఠినంగా శిక్షింపబడతాడు (45, 46 వచనాలు).[17] దేవుని ప్రజల అజమాయిషిని తీసికొన్న శాస్త్రులకును పరిసయ్యులకును వర్తింపజేయకుండ ఈ లేఖనాన్ని చదవడం కష్టమౌతుంది (మత్తయి 23:2 చూడు). అయితే వారు తమ బాధ్యత విషయంలో నమ్మకంగా ఉండలేదు (మత్తయి 9:36; యోహాను 10:12).

అప్పుడు క్రీస్తు ప్రభువు యిలా అన్నారు: "తన యాజమానుని చిత్తమెరిగియుండియు సిద్ధపడక, అతని చిత్తము చొప్పున జరిగింపక ఉండు దాసునికి అనేకమైన దెబ్బలు తగులును. అయితే తెలియక దెబ్బలకు తగిన పనులు చేసినవానికి కొద్ది దెబ్బలే తగులును. ఎవనికి ఎక్కువగా ఇయ్యబడెనో వానియొద్ద ఎక్కువగా తీయజూతురు, మనుష్యులు ఎవనికి ఎక్కువగా అప్పగింతురో వాని యొద్ద ఎక్కువగా అడుగుదురు" (47, 48ఎ వ.). నరకములో శిక్షకు అంతస్తులుంటాయనే నూతన ఉపదేశము ప్రకటించడమే ప్రభువు

ఈ మాటలు పలుకుటలో ఉద్దేశమైనట్టుంది.[18] ఆధిక్యతలు బాధ్యతలను తెస్తాయని ఆయన నొక్కి చెప్పారు. ఆధిక్యత ఎక్కువయ్యిందా, బాధ్యత కూడ ఎక్కువే ఔతుంది (యాకోబు 3:1 చూడు).

క్రీస్తుబోధ సాధారణమైన వర్తింపా, ప్రత్యేకమైన వర్తింపుకలదా అనే పేతురు ప్రశ్నకు క్రీస్తు ప్రభువు యొక్క జవాబు (లూకా 12:41), "రెండును" అన్నట్టుంది. దేవుడు అనుగ్రహించిన ప్రత్యేకమైన బాధ్యతలకు అది సాధారణమైన వర్తింపు కలిగియుంది. "యజమానుడు బాధ్యతనప్పగించే ఏ జ్ఞానముగల నమ్మకమైన సేవకునితోనైనా నేను మాట్లాడుతున్నాను ..." అంటూ ప్రభువు యొక్క జవాబునుThe New Living Translation తర్జుమా చేస్తుంది (42 వ.). అయినా, పేతురును తక్కిన అపొస్తలులును వివేచిస్తున్నట్టయితే, ఉపమానాలు వారికి ప్రత్యేకమైన వర్తింపుగలవైయున్నట్టు గ్రహించవలసి యుంటుంది. ప్రభువు వారికి "ఎక్కువ" అప్పగిస్తున్నారు గనుక "ఎక్కువ" వారినుండి కోరబడుతుంది. లూకా 12:47, 48 మనతో మాట్లాడుతున్నట్టు మనం గ్రహించవలసి యుంది: దేవుడు మనకు అధికంగా అనుగ్రహింపలేదా?[19] అప్పుడు ఎక్కువగా మనయొద్దనుండి కోరబడదా? "చెవిగలవాడు వినునుగాక" (ప్రకటన 2:7ఎ).

## నిరాకరించుటపై పాత, క్రొత్త ఉపదేశము

## (లూకా 12:49-59)

**నిరాకరణ సమాధానాన్ని లయపరచుతుంది (49–53 వచనాలు)**

తాను మరలివచ్చుటను గూర్చి ప్రభువు మాట్లాడగా (12:40), దానికి ముందు ఆయన మరణముతో పాటు జరుగవలసిన అనేక సంగతులు ఆయనకు జ్ఞాపకం వచ్చియుంటాయి: "నేను భూమిమీద అగ్నివేయవచ్చితిని; అది ఇదివరకే రగులుకొని మండవలెనని యెంతో కోరుచున్నాను. అయితే నేను పొందవలసిన బాప్తిస్మమున్నది; అది నెరవేరువరకు నేనెంతో యిబ్బంది పడుచున్నాను" (49, 50 వచనాలు). బాప్తిస్మం అనేది యిక్కడ ఆయన శ్రమల బాప్తిస్మం.[20] తన వెనుక ఉన్న సిలువ అనే యిబ్బందిని క్రీస్తు ఆశించుతున్నారు. "రక్షకుని హృదయములో మూయబడియున్న అగ్ని పర్వతపు భావోద్రేకం యొక్క క్షణిక దర్శనాన్ని పట్టుకొనడానికి ఇలా బహిర్గతమైనది మనకు సహాయ పడుతుందని" A. T. Robertson అన్నాడు.[21]

"భూమి మీద అగ్నివేయ"డమనేది, తన పరిచర్యకు ప్రతిఫలంగా వచ్చే తీవ్ర పరిణామాలు. ప్రభువు యిలా కొనసాగించారు; "నేను భూమి మీద సమాధానము కలుగజేయ వచ్చితినని తలంచుచున్నారా? కాదు; భేదమునే కలుగజేయ వచ్చితినని మీతో చెప్పుచున్నాను" (51 వ. ; మత్తయి 10:34). క్రీస్తు ప్రభువు చెప్పేదాన్ని అపార్థం చేసికోవద్దు. క్రీస్తు సమాధానాన్నే కోరారు, విభజనను కాదు. "ఒకరితో నొకరు సమాధానంగా ఉండుడని" ఆయన తన శిష్యులను కోరారు (మార్కు 9:50). "అందరితో సమాధానము" కలిగియుండ ప్రయత్నించుడని ప్రభువు తన అనుచరులకు ఆజ్ఞాపించారు

(హెబ్రీ. 12:14).[22] అదే సమయంలో, కొందరు ఆయనను అంగీకరిస్తారని, మరికొందరు ఆయనను నిరాకరిస్తారని – అది విభజన కలిగిస్తుందని ఆయన ఎరుగు.

> ఇప్పటినుండి ఒక ఇంటిలో అయిదుగురు వేరుపడి, ఇద్దరికి విరోధముగా ముగ్గురును, ముగ్గురికి విరోధముగా యిద్దరును ఉందురు. తండ్రి కుమారునికిని, కుమారుడు తండ్రికిని, తల్లి కుమార్తెకును, కుమార్తె తల్లికిని, అత్త కోడలికిని, కోడలు అత్తకును విరోధముగా ఉందురని చెప్పెను (లూకా 12:52, 53; మత్తయి 10:35, 36 చూడు).[23]

నేను ఎల్లప్పుడు అర్థం చేసికో గలిగేదానికంటె మీలో కొందరు శ్రేష్ఠంగా దీన్ని గ్రహించుతారు. ఆలాటి విభజన ఎక్కడవచ్చినా, అది ప్రభువు హృదయాన్ని పగుల గొడుతుంది.

**నిరాకరణ గ్రహింపును నశింపజేస్తుంది (54–59 వచనాలు)**

ఆయన మాటలు వింటున్న అనేకులు ఆయనను యింతకుముందే నిరాకరించి యున్నారు (56 వ.). ఏది న్యాయమో వారంతట వారే ఆలోచించే స్థితిలో లేరు (57 వ.). వారు చిహ్నములను గర్తించలేక పోయిరి అంటే, ఆయన అద్భుతములు, ఆయన జీవితం, ఆయన బోధలు–ఆయన మెస్సీయయని నిజంగా రుజువు చేసున్నాయి (54–56 వచనాలు; మత్తయి 16:2, 3 చూడు). కుటుంబ తగువులను సరిచేయుమని కోరిన మనిషిని ఆయన గుర్తు చేసికొంటూ ఉండవచ్చు. ఇతరులతో పొత్తుకలుపుకొని పొమ్మని ఆయన కోరుతున్నారు (58, 59 వచనాలు; మత్తయి 5:25, 26 తో పోల్చి చూడు). ఒక మనిషి ప్రభువును నిరాకరించినప్పుడు. అతని ఆలోచనా విధానమే కుంటుపడుతుంది.

## మారుమనస్సుపై పాత, క్రొత్త ఉపదేశం

## (లూకా 13:1-9)

**మారుమనస్సు పొందు లేక నశించు (1–5 వచనాలు)**

ప్రభువు ఉపదేశించచడం కొనసాగుచుండగా (1ఎ వ.), ఆయన మరోసారి ఆటంకపరచబడ్డారు – గలిలయనుండి రిపోర్టు వచ్చింది – "పిలాతు గలిలయులైన కొందరి – రక్తము వారి బలులతో కలిపియుండెను" (1బి వ.).[24] ఈ ఆటంకాన్ని మారుమనస్సుపై బోధించే అవకాశంగా ప్రభువు మార్చుకున్నారు:

> ఈ గలిలయులు అట్టి హింసలు పొందినందున వారు గలిలయులందరికంటె పాపులని మీరు తలంచుచున్నారా? కారని మీతో చెప్పుచున్నాను, మీరు మారుమనస్సు పొందనియెడల మీరందరును ఆలాగే నశింతురు. మరియు సిలోయములోని[25] గోపురము పడి చచ్చిన ఆ పదునెనిమిదిమంది, యెరూషలేములో కాపురమున్న వారందరికంటె అపరాధులని తలంచుచున్నారా? కారని మీతో చెప్పుచున్నాను; మీరు మారుమనస్సు పొందనియెడల మీరందరును ఆలాగే నశింతురు (2–5 వచనాలు).

ప్రస్తావించిన విపత్తులలో ఏ ఒక్కదాని మీదకూడా చరిత్ర ఏలాటి వెలుగును చిమ్మ లేదు. అలా చనిపోయినవారు ఎవరైనాసరే. బహు చెడ్డవారైయుండాలని యూదులు తీర్మానించారు. తాను అనుభవించే శ్రమలనుబట్టి ఒక వ్యక్తిని మనం తీర్పు తీర్చకూడదని ప్రభువు ముందుగానే బోధించారు (యోహాను 9:3).[26] అందరు పాపులేయని (రోమా. 3:23 చూడు); ఆత్మసంబంధమైన మరణానికి పాత్రులేయని (రోమా. 6:23). ఆయన యిప్పుడు సూచించారు. "మీరు మారుమనస్సు పొందనియెడల మీరందరును ఆలాగే నశించెదరు" అనేది ఆయన తీర్మానం (లూకా 13:3, 5). జీవితము మారునట్లుగా మనస్సు మారునదే మారుమనస్సు.[27] పాపము ఎంత భయంకరమయ్యిందో గుర్తించి, ప్రభువు సహాయముతో ఒకడు తన జీవితాన్ని మార్చుకునే తీర్మానం అందులో యిమిడియుంది. ప్రతి వ్యక్తి జీవితంలోను మారుమనస్సు అనేది బహుగా కావలసిన అవసరతయైయుంది.

**మారుమనస్సు పొందు లేక నశించిపో (6-9 వచనాలు)**

దేవుడు దీర్ఘశాంతుడు, (రోమా. 2:4; 2 పేతురు 3:9) అయినా ఆయన కనికరమునకు హద్దులుంటాయని నొక్కి చెప్పడానికి (రోమా. 2:5, 6; యిర్మీయా 8:20; ఆమోసు 4:12లను చూడు) క్రీస్తు ప్రభువు ఒక ఉపమానాన్ని చెప్పారు. ఫలములు ఫలించకుండ మూడు సంవత్సరాలు తప్పిపోయిన అంజూరపు చెట్టును గూర్చిన చిన్న కథను ఆయన చెప్పారు.[28] దానికి యింకొక అవకాశం కలిగింది. మరొక సంవత్సరము కూడ జాగ్రత్తగా సాగుచేసిన పిమ్మట అది ఫలింపనిచో నరికివేయబడవలసి యుండును. గొడ్డుబోతు అంజూరపు చెట్టు పనికిమాలినది మాత్రమే కాదు; అది ఆటంకంగా కూడ ఉంటుంది; ఫలించే చెట్టు అనుభవించవలసిన సారాన్ని, స్థలాన్ని అది తీసికొంటుంది. దానిని నరికి వేయవలసి వస్తుంది.

జాతిగా యూదులకు యిది వర్తింపజేయవచ్చు. ప్రభువైన యేసు వారితో కూడ దాదాపు మూడు సంవత్సరాలు ఉన్నారు. అయితే, వారి అవిశ్వాసమువలన ఫలించ కున్నారు, వారికి మరొక అవకాశం అనుగ్రహించబడుతుంది. క్రీస్తు వారితో మరికొన్ని నెలలు ఉండబోతారు. అప్పుడు, ఆయన ఆరోహణాంతరం – వారిని పాపము విషయమై ఒప్పించడానికిని (యోహాను 16:8) ఆయన రాజ్యం స్థాపించడానికిని పరిశుద్ధాత్మ యెరూషలేమునకు వస్తాడు.[29] ఆ తరువాత కూడ, వారు మారుమనస్సు పొందకుంటే, దేవుని ప్రజలుగా ఉండకుండ వారు కొట్టివేయబడతారు. విపత్తు వాకిటనే పొంచియుంది.[30]

కేవలం దీన్ని మనం యితరులకు మాత్రమే వర్తింపజేయకుండ చూచుకోవాలి. మనలో ప్రతి ఒక్కరు, వ్యక్తిగతంగా ఒప్పింపబడినవారై యుంటారు. మారుమనస్సు పొంది దేవుని కొరకు ఫలములు ఫలించడానికి గాను దేవుడు ప్రతిఒక్క అవకాశాన్ని అనుగ్రహించాడు.[31] మనం మన అవకాశాలను అలక్ష్యం చేశామంటే, ఏదో ఒక సమయములో, "ఇక చాలు, ఫలింపని వారిని నరికి వేయండి" అని ఆయన అనబోతాడు! మారుమనస్సు పొంది మార్పునొందడానికి యిదే సమయం ఆలస్యం మంచిది కాదు.

# సంతోషించడంలో పాత, క్రొత్త ఉపదేశం

# (లూకా 13:10-21)

**సంతోషించనివారు (10-17ఎ వచనాలు)**

ప్రభువైన యేసు ఒక సబ్బాతు దినాన సమాజమందిరములో బోధించుచుండగా, పదునెనిమిది ఏండ్లనుండి ఒంగిన నడుముగల ఒక స్త్రీని బాగు చేశారు (10-13 వచనాలు).[32] ఇది మరొక సబ్బాతు సంఘర్షణకు/దారితీసింది (14 వ.).[33] ఒక జంతువు గుంటలో పడితే సబ్బాతు దినాన దాన్ని లేవనెత్తే ఉదాహరణను ప్రభువు ఉపయోగించారు (మత్తయి 12:11, 12). ఈ సారి కూడ ఆయన ఆలాటి ఉదాహరణనే ఉపయోగించారు:

> వేషధారులారా, మీలో ప్రతివాడును విశ్రాంతి దినమున తన యెద్దునైనను గాడిదనైనను గాడియొద్దనుండి విప్పి, తోలుకొనిపోయి, నీళ్లు పెట్టును గదా. ఇదిగో పదునెనిమిది ఏండ్లనుండి సాతాను బంధించిన అబ్రాహాము కుమార్తెయైన యీమెను విశ్రాంతి దినమందు ఈ కట్లనుండి విడిపింపదగదా? అని అతనితో చెప్పెను (15బి, 16 వచనాలు).

మరోసారి ఆయన వ్యతిరేకులు నిరుత్తరులై నిలిచారు. ఆయన నెదిరించినవారందరు సిగ్గుపడ్డారు (17ఎ వ.).

**ఆనందించినవారు (17బి-21 వచనాలు)**

క్రీస్తు శత్రువులు ఆనందించలేక పోయారుగాని, అక్కడ నిలిచియున్న వారిలో అనేకులు ఆ స్త్రీ బాగుపడుటలోనే గాక, "ఆయన చేసిన ఘనకార్యములన్నిటిని చూచి" సంతోషించారు (17బి వ.). భవిష్యత్తులో ఆయనను అంగీకరిస్తారనే దానికి వారి సంతోషమే సూచనయైయుంది. కాలక్రమంలో రాజ్యం విస్తరించుతుందని ఎదురు చూచే రెండు ఉపమానాలను ప్రభువు తిరిగి చెప్పారు (18-21 వచనాలు; మత్తయి 13:31-33ను చూడు).[34]

# అవిశ్వాసముపై పాత, క్రొత్త ఉపదేశం

# (లూకా 13:22 ; యోహాను 10:22-39)

రెండు ఉపమానాలను దాఖలు చేసిన పిమ్మట, "ఆయన యెరూషలేమునకు ప్రయాణమై పోవుచు బోధించుచు పట్టణములలోను గ్రామములలోను సంచారము చేయుచుండెను" అని లూకా తెలిపాడు (13:22). ప్రభువు ఎక్కడ సంచరించినా, ఆయన చివరి గమ్యం ఆయన చేతిలో ఉంది అనేది ఈ వాస్తవం సూచిస్తుంది. తరువాత యూదయ పరిచర్య ముగించినప్పుడు ఆయన పట్టణాన్ని సందర్శించిన సంగతి యోహాను రచన తెలియజేస్తుంది (యోహాను 10:22-39).

ప్రభువైన యేసు ఆలయ ప్రతిష్ఠ పండుగకు యెరూషలేము వెళ్లారు (యోహాను 10:22). స్థాపించిన యూదుల పండుగలో యిది కడపటిది.[35] మెక్కబీల స్వాతంత్ర్య కాలములో నిబంధనల మధ్యకాలమందు యిది ఆరంభమయ్యింది (క్రీ.పూ. 165 ప్రాంతంలో), దేవాలయము తిరిగి ప్రతిష్ఠింపబడిన సందర్భాన్ని యిది జ్ఞాపకార్థంగా ఆచరింపబడుతుంది.[36] దీనికి ముందు యాంటియోకస్ ఎఫిఫినాసుచే అపవిత్ర పరచబడింది. ఆ కాలానికి, దీనిని ఆలయ ప్రతిష్ఠ పండుగ అనడం జరిగింది. హెబ్రీలో దీనికి: హనుక్కా (లేక చానుకా) అని పేరు. ఈ పండుగ జనవరిలో వస్తుంది (యోహాను 10:23ఎ గమనించు). ప్రభువైన యేసు యొక్క భూనివాస కాలంలో, అది ఎనిమిది రోజులు,[37] జరిగేది, సహజంగానే జనుల కూడికగా ఉండేవి.

**అవిశ్వాసము మాటలలో కనుపరచబడింది**

**(యోహాను 10:23బి–30)**

పండుగ సమయాలలో, దేవాలయములో యేసు సొలొమోను మంటపమున తిరుగులాడుచున్నారు (23బి వ.).[38] అన్యజనుల ప్రాంగణానికి తూర్పు గోడవైపున ఈ స్థలముంది.[39] యూదా మత నాయకులు[40] ఆయన చుట్టు పోగై – "ఎంతకాలము మమ్మును సందేహ పెట్టుదువు? నీవు క్రీస్తువైతే మాతో స్పష్టముగా చెప్పుమనిరి" (24 వ.). తాను మెస్సీయ అయ్యున్నట్టు దానికి సమానమైన పదాల్లో ప్రభువు బహిరంగంగానే సూచించారు.[41] అయితే "నేను క్రీస్తును" అనే పదాలు ఆయన వాడలేదు.[42] ఎవడైనా అలా చెప్పుకోవచ్చు అందులో విశేషమేమి లేదు. కాని ఆయనయైతే ఆయన క్రీస్తును/ మెస్సీయానని తాను చేసినవాటి చేతను, బోధించినవాటిచేతను కనుపరచగోరారు (25, 37, 38 వచనాలు).[43]

తనయందు విశ్వాసముంచవలసి వస్తుందని శ్రతువులు ఆ ప్రశ్నను అడిగినట్టు లేరు. ఆయనను చంపుటకుగాను దేవదూషణ చేస్తున్నాడని నేరం మోపే అవకాశంకొరకు వారు ఎదురు చూస్తున్నారు.[44] యేసు ప్రభువు వారికి యిలా ప్రత్యుత్తరమిచ్చారు: "–మీతో చెప్పితిని గాని మీరు నమ్మరు, నేను నా తండ్రి నామమందు చేయుచున్న క్రియలు నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి. అయితే మీరు నా గొఱ్ఱెలలో చేరినవారు కారు గనుక మీరు నమ్మరు" (25, 26 వచనాలు).

తన "గొర్రెలను" గూర్చి మాట్లాడడంలో, ఈ అధ్యాయంలో ముందుగా చెప్పిన మంచి కాపరి అనే ఉదాహరణను ఆయన తిరిగి తీసికొన్నారు (1–18 వచనాలు). తన గొర్రెల కొరకు తన జాగ్రత్తను, తన తండ్రి జాగ్రత్తను గూర్చి ఆయన పలికారు (27–29 వచనాలు[45]) – అంటే, తనయందు విశ్వాసముంచి తన్ను వెంబడించిన వారిని గూర్చి మాట్లాడారు. ఇందులో కూడ, "నేనును నా తండ్రియును ఏకమైయున్నామని వారితో చెప్పెను" (30 వ.).

**క్రియల్లో అవిశ్వాసాన్ని ప్రదర్శించడం (యోహాను 10:31-39)**

క్రీస్తు ధైర్యము ఆయన శత్రువులను కోపోద్రేకులుగా చేసింది. ఆయన్ను చంపడానికని వారు మరోమారు రాళ్లు చేత పట్టారు (31 వ.; యోహాను 8:59 చూడు). "నీవు మనుష్యుడవై యుండి దేవుడనని చెప్పుకొనుచున్నావు. గనుక దేవదూషణ చేసినందుకే నిన్ను రాళ్లతో కొట్టుదుము గాని మంచిక్రియ చేసినందుకు కాదని" వారాయనకు చెప్పారు (యోహాను 10:33). దేవుని ప్రతినిధులను "దేవుళ్లని" ధర్మశాస్త్రం కొన్ని సార్లు పిలిచిందని వారికి జ్ఞాపకం చేశారు (34 వ., కీర్తన. 82:6 చూడు).[46] అది దేవదూషణ కానట్టయితే "దేవుడు" అనే బిరుదుకు నిజముగా పాత్రుడైయున్న ఒకనిని సూచించడం ఎలా దేవదూషణ అవుతుందో (35[47]; 36)! తన క్రియలను (అద్భుతములను) పరీక్షించుడని, ఆయన దేవుని కుమారుడు ఔనో కాదో విచారించుడని ఆయన వారికి సవాలు విసిరారు (37, 38 వచనాలు).

ఆలకించడానికి నిరాకరించి, వారు ఆయనను పట్టుకొనబోయారు (39ఎ వ.; యోహాను 7:44 చూడు). మరల, ఆయన వారిని తప్పించుకొని పోయారు (39బి; యోహాను 8:59 చూడు).

## క్రీస్తు అక్కరను గూర్చిన పాత, క్రొత్త ఉపదేశం (మత్తయి 19:1, 2 ; మార్కు 10:1; లూకా 13:23-35; యోహాను 10:40-42)

మరోసారి యెరూషలేము ప్రభువుకు ద్వారాలను మూసివేసింది. ప్రస్తుతానికి ఆయన పని అక్కడ జరుగుతుంది.[48] మూడు సంవత్సరాలకు ముందుగా ఆయన బాప్తిస్మాల కార్యక్రమం ఎక్కడ జరిగించారో అక్కడికి తూర్పువైపుగా పయనించి, ప్రభువును ఆయన శిష్యులును, యూదయను విడిచిపోయారు. "యొర్దాను అద్దరిని యోహాను మొదట బాప్తిస్మమిచ్చుచుండిన స్థలమునకు ఆయన తిరిగి వెళ్లి అక్కడనుండెను" (యోహాను 10:40). ఆ ప్రాంతము పెరయ అనబడుతుంది.[49]

పెరయ యూదుల భూభాగంగా ఎంచబడుతుంది. గలిలయ యూదయలు ఎలాగో ఆలాగే పెరయ పౌరులు కూడ మత, సాంఘీక చట్టములచే నడిపింపబడతారు. అయితే యొర్దానుకు పశ్చిమ భాగాన నివసించేవారు వారిని తక్కువ వారైనట్టు అంటే, ప్రాముఖ్యత లేనివారైనట్టు చూస్తారు. క్రీస్తుకు ఆలాటి అభిప్రాయమేమి లేదు. రక్షణయొక్క అవసరతలో ఉన్న జనులచే పెరయ నిండింది. తరువాత ఆయన 3 1/2 మాసాలు దాదాపు అక్కడే గడుపుతారు.[50]

క్రొత్త అమరికలో ఆయన విజయాన్ని సాధించారు. "బహు జనసమూహములు" ఆయనను వెంబడించారు (మత్తయి 19:2). ఆయన వారికి బోధించారు (మార్కు 10:1), స్వస్థపరచారు (మత్తయి 19:2), దయ్యములను వెళ్లగొట్టారు (లూకా 13:32). "అనేకులు ఆయన యొద్దకు వచ్చి – యోహాను ఏ సూచక క్రియను చేయలేదు గాని[51] యీయనను

గూర్చి యోహాను చెప్పిన సంగతులన్నియు సత్యమైనవనిరి. అక్కడ అనేకులు ఆయన యందు విశ్వాసముంచిరి" (యోహాను 10:41, 42).

పెరయ పరిచర్యలో ప్రభువును గూర్చిన రెండు సంభవాలను చూచి ఈ పాఠాన్ని ముగించుదాం: ప్రభువు నుండి హెచ్చరిక; ఆయనకు హెచ్చరిక.

**ప్రభువైన యేసునుండి హెచ్చరిక (లూకా 13:23-30)**

ఒక రోజున, క్రీస్తు ప్రభువు బోధించుచుండగా, "ఒకడు – ప్రభువా, రక్షణపొందువారు కొద్దిమందేనా?" అని అడిగాడు (లూకా 13:23ఎ). "మారు మనస్సు పొందనియెడల మీరందరు ఆలాగే నశించెదరు" అన్న ప్రభువు మాటలు దానికి బదులైయుండవచ్చు (లూకా 13:1-5). కొండమీద ప్రసంగంలో, రక్షింపబడేవారు కొద్ది మంది యన్నట్టు ఆయన బోధించారు (మత్తయి 7:13, 14). ఎవరు రక్షింపబడతారు ఎవరు రక్షింపబడరనే ఉపదేశము ఈ సందర్భంలో ఆయన జవాబుగా ఉంటుంది:

- రక్షణ మార్గము యిరుకు, కష్టమునైయుంది (లూకా 13:24ను మత్తయి 7:13, 14తో పోల్చి చూడు).
- రక్షింపబడతామనుకునేవారు రక్షింపబడరు (లూకా 13:25-27; మత్తయి 7:21-23తో పోల్చి చూడు).
- వారు రక్షింపబడడం సాధ్యం కాదని అన్యజనులను గూర్చి యూదులు అనుకున్నా, కొందరు అన్యజనులు రక్షింపబడతారు (లూకా 13:28-30; మత్తయి 8:11, 12తో పోల్చి చూడు).

రక్షింపబడే ప్రత్యేకించిన సంఖ్య ఎంత అనేది కాదు గాని, ఆ సంఖ్యలో తాను ఉన్నాడో లేడో ప్రశ్నించేవాడు గ్రహించాలని క్రీస్తు కోరాడు.

**ప్రభువుకు హెచ్చరిక (లూకా 13:31-35)**

"ఆ గడియలోనే కొందరు పరిసయ్యులు వచ్చి – నీవిక్కడనుండి బయలుదేరి పొమ్ము; హేరోదు నిన్ను చంపగోరుచున్నాడని" ఆయనతో చెప్పారు (31 వ.). వారు ప్రస్తావించిన అపాయము నిజమే. హేరోదు పెరయకు ఏలిక, అతడు గలిలయవాడు గనుక[52] బాప్తిస్మమిచ్చు యోహాను చెరపట్టింది, చంపింది కూడ పెరయ ప్రాంతంలోనే.[53] పైగా, గత పాఠంలో ప్రస్తావించినట్టు, ప్రభువైన యేసు పట్ల ఆరోగ్యవంతము కాని కుతూహలాన్ని హేరోదు పెంచుకొని ఆయనను వెదకుతున్నాడు (మార్కు 6:14; లూకా 9:9; 23:8లను చూడు).

పరిసయ్యులు ఆ విధంగా ఎందుకు హెచ్చరించారో అర్థం కావడం లేదు. వారు క్రీస్తు క్షేమాన్ని కోరడమనేది వాస్తవమైయుండదు. వారు పెరయలో నివసించినట్టయితే, ఏ విధమైన ఆందోళన రేపకముందే ఆయన వారి ప్రాంతాన్ని విడిచిపోవాలని వారు

కోరుకుంటారు. వారు ఎక్కడ వసించినా, అధికమైన అధికారాన్ని ఉపయోగించే మహాసభ (సన్‌హెడ్రిన్) ఉన్న యూదయకు ఆయన తిరిగి రావాలని వారనుకుంటారు.

హేరోదు విషయం ఆయన పట్టించుకోనట్టు ప్రభువు జవాబు సూచించినా, ఆయన బదులిచ్చిన తీరు వారిని దిగ్భ్రాంతులనుగా చేసినట్టుంది. "-మీరు వెళ్లి, ఆ నక్కతో ఈలాగు చెప్పుడి,[54] ఇదిగో నేడును రేపును నేను దయ్యములను వెళ్లగొట్టుచు (రోగులను) స్వస్థపరచుచు నుండి మూడవ దినమున పూర్ణసిద్ధి పొందెదను"[55] (32 వ.). ఆయన యింకను యిలా అన్నాడు: "అయినను నేను రేపు ఎల్లుండి నా త్రోవను పోవుచుండ వలెను" (33ఎ వ.). "హేరోదు ఏమి చెప్పినా ఏమి చేసినా, నాకు అని ఒక పని ఉంది: దాన్ని నేను ముగించాలి." అన్నట్టు ప్రభువు పలికారు. "ప్రవక్త యెరూషలేమునకు వెలుపల నశించుట వీలుకాదు" అని ఆయన దానితో చేర్చారు (33బి వ.). దానికి అర్థమేమంటే, "పెరయలో హేరోదు నన్ను చంపుతాడని ఆందోళనపడకండి, నేను యెరూషలేములో చంపబడవలసియుంది. ఎంతోమంది దేవుని ప్రవక్తలను మీరు చంపిన స్థలం అదే గదా!" "ఈ మాటలు పలికిన తరువాత, యెరూషలేమును గూర్చి ఆయన ఒక విచారకరమైన అంశాన్ని వెల్లడించారు (34, 35 వచనాలు).[56]

## ముగింపు

పాత వస్తువులను సేకరించేవారు, పాత వస్తువులనే ఇష్టపడతారు. "ఒకప్పుడు చేసినంత గట్టిగా నేడు వస్తువులు చేయడం లేదు" అని వారు అంటూ ఉంటారు. ఇతరులైతే నవీనమైనవాటిని యిష్టపడతారు: ప్రతిదానికి తాజాగా వచ్చినవై కావాలని కోరుకుంటారు. "అది క్రొత్తదైతే, శ్రేష్ఠమయ్యిందే" అని వీరంటారు. వాస్తవానికి, రెండింటికి చోటుంది.- పాతదీ కావాలి, క్రొత్తదీ కావాలి. ఉదాహరణకు, నేను డాక్టరు నొద్దకు వెళ్లాననుకో, అధునాతనమైన చికిత్సను కోరుతాను, అదే సమయంలో పాతకాలంలో ఉన్న శ్రద్ధను కోరుతాను. ఈ పాఠంలో క్రీస్తు ప్రభువు పాత ఉపదేశాన్ని జ్ఞాపకం చేస్తూ, నూతనమైన సత్యాలను, భావాలను ఆయన సూచించారు. దేవుని వాక్యం విషయంలో ఒక అద్భుతమైన సంగతి ఏమంటే అది పాతదిగా ఉంటూ, ఎల్లప్పుడు నూతనంగానే గోచరిస్తుంది!

## నోట్సు

మనం చదివిన లేఖనాల్లో అనేక ప్రసంగపు అవకాశాలున్నాయి. భౌతిక వాదమును గూర్చిన యేసు క్రీస్తువారి బోధ (లూకా 12:13-34) ఒక ప్రసంగాంశంగా చేయవచ్చు. అవివేకమైన ధనవంతునిది ఒక ప్రసంగాంశం కావచ్చు (లూకా 12:13-21). మారుమనస్సును గూర్చిన దానికంటే ఎక్కువగా అవసరమైన మరి ఏ ప్రసంగములేదనే చెప్పవచ్చు (లూకా 13:1-5). ఫలించని అంజూరపు చెట్టు ఉపమానాన్ని నీవు ఉపయోగించవచ్చు (లూకా 13:6-9).

## సూచనలు

[1]దైవ ప్రేరేపితాన్ని లేదనేవారు సువార్త రచయితలమీద నేరం మోపుతారు. క్రీస్తు ఒకే విషయాన్ని రెండు సార్లు చెప్పియుండరు అనేది వారి వాదన. అయినా వారు తమ అభిమాన అంశాలను మళ్లి మళ్లి అంటూనే ఉంటారు. పైగా, నిర్గమ. 20లోను, ద్వితీయో. 5లోను పది ఆజ్ఞలు చెప్పబడ్డాయి. తండ్రే ఆ పని చేసినప్పుడు, కుమారుడు అలా ఎందుకు చేయకూడదు. [2]"క్రీస్తు జీవితం, 3లో" ఈ ఉదాహరణ చర్చించబడింది. [3]గ్రీకులో వలె తెలుగులోకూడ రెండు పదాలున్నాయి: bios ప్రాణము, zoa జీవితము. ఇంగ్లీషులోనైతే రెండింటికి ఉరితీలి అనే ఒకే పదం. [4]W. E. Vine, "Pleon - exia" *The Expanded Vine's Expository Dictionary of New Testament Words*,ed. John R. Kohlenberger lll with James A. Swanson (Minneapolis: Bethany House Publishers, 1984), 245. [5]ఈ ఉపమానం యొక్క చర్చ కొరకు "విజయవంతులైన వ్యాపారుల తప్పులు" అనే పాఠాన్ని చూడు. [6]లూకా 6లో కొండ మీద ప్రసంగంలోని ఎక్కువ భాగం లూకా దాఖలు చేశాడు. లూకా 12:22–31తో మత్తయి 6:25–34ను, లూకా 12:33, 34తో మత్తయి 6:19–21 పోల్చి చూడు. [7]దేవుడు వారికి రాజ్యాన్ని యిచ్చాడు. సంఘం/రాజ్యం ఆయన మరణ సమాధి, పునరుత్థానాల తరువాత వచ్చిన తొలి పెంతెకొస్తు దినాన స్థాపింపబడింది (అపొ. 2). [8]1 తిమోతి 6:17–19ని కూడా చూడు. యువకుడైన ధనవంతునికి కూడ ప్రభువు అదే ఆదేశాన్ని యిచ్చారు (మత్తయ 19:21 చూడు). [9]ఆగస్టీను నుండి ట్రెంచ్ చే ఈ ఉదాహరణ ఉపయోగించబడింది. 341. [10]KJV చూడు.

[11]Neil R. Lightfoot, *The Parables of Jesus,* Part l (Austin, Tex.: R. B. Sweet, Co., 1963), 74. [12]ప్రభువు యొక్క రెండవ రాకడకు ఇది తేటైన రెండవ రెఫరెన్స్. మొదటిది మత్తయి 16:27లో ఉంది. "క్రీస్తు జీవితం, 3లో" ఉంది. [13]ఇక్కడ ప్రభువు ఉపమానం అనే పదాన్ని ఉపయోగించలేదు, కాని పేతురు ఉపయోగించాడు (లూకా 12:41). ఉదాహరించే దానికి కూడ కొన్ని సార్లు ఉపమానం అని అన్నారు. [14]ప్రకటింపకయే వచ్చిన దొంగ ఉదాహరణను ప్రభువు తిరిగి (మత్తయి 24:43) ఉపయోగించారు. రెండవ రాకడకు సమయాన్ని నిర్ణయించేవారి నోళ్లు ఈ రెపరెన్స్ శాశ్వతంగా మూయాలి. [15]దివిటీలు, పెండ్లి విందు అనేవి తరువాత ఉపమానాన్ని జ్ఞాపకం చేస్తాయి (మత్తయి 25:1–13). [16]ఈ ఉదాహరణను ప్రభువు మరలా ఉపయోగించారు (మత్తయి 24:45–51 చూడు). [17]లూకా 12:46లో "నరికించి" అనేది అచ్చమైన గ్రీకు పదం యొక్క తర్జుమాయైయుంది. అపనమ్మకస్థులతో పాలు నియమించడం అంటే వారితో సమానంగా చేయుననే భావన వస్తుంది – గనుక "నరికించి" అనేది గట్టిగా దెబ్బలు కొట్టి అనే భావనను కనుపరచుతుంది. [18]లూకా 12:47, 48లను అమితంగా వత్తినట్టయితే, సంగతులు తెలియక పోవడం మేలనే భావనయే కలుగుతుంది. అయితే, అది నిజం కాదు (యోహాను 8:32; అపొ. 17:30 చూడు). [19]దేవుడు మనకు యిచ్చిన దీవెనలను నీవు లెక్కించవచ్చు – దానితో బాధ్యతను ఆలోచింపవచ్చు. [20]మార్కు 10:38, 39ని చూడు, బాప్తిస్మమంటే అక్షరార్థం "ముంచుట." సిలువపై క్రీస్తు శ్రమలలో ముంచబడ్డారు.

[21]A. T. Robertson, *Epochs in the Life of Jesus* (London: Hodder and Stoughton, n.d), 127; quoted in Robert Duncan Culver, *The Life of Christ* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 179. [22]ఇతరులతో సమాధానంగా ఉండే ప్రయాసలో, మత్తయి 5:9, రోమా 12:18; 14:19; 1 థెస్స. 5:13; యాకోబు 3:17; 1 పేతురు3:11లను చూడు. [23]ఈలాటి సంఘర్షణ కొరకు, "క్రీస్తు జీవితం, 2ను" చూడు. [24]ఆ విపత్తు యొక్క సమాచారం ఆ ప్రాంతానికి అప్పుడే చేరియుండవచ్చు. నిత్య సత్యాలకంటె, ప్రస్తుతపు సమాచారము జనులను ఎక్కువగా ఆకర్షిస్తుంది. గలిలయులను పిలాతు ఎందుకు చంపాడో John F. Carter కొన్ని ఊహలను ఊహించాడు. John Franklin Carter, A Layman's Harmony of the Gospels [Nashville: Broadman Press, 1961], 205. [25]సిలోయమను గోపురం – యెరూషలేములోని సిలోయమను కోనేటి దగ్గర ఉండే అవకాశముంది – అయితే ఆలాటిది లేఖనమేది సూచించడం లేదు. [26]యోహను 9:2లో గుడ్డివాని గూర్చి ఆలాటి ప్రశ్నయే వచ్చింది. ఈ పాఠంలో యిది చర్చించబడింది. [27]"రక్షణను గ్రహించుట" అనే సంచికను చూడు. [28]అంజూరపు చెట్టు కాపుకాసేది మూడు సంవత్సరాల వయస్సులోననే వాస్తవాన్ని యిది సూచింపవచ్చు. [29]అక్షరార్థంగా ఇంకో సంవత్సరం అనే భావం తీసుకుంటె క్రీస్తు పరిచర్యలోని ఆఖరి మాసాలను, యెరూషలేములో సంఘ స్థాపన యొక్క తొలి మాసాలను ఆవరించి ఉంటుంది. [30]యూదుల దేశము క్రీస్తును నిరాకరించినదాని ప్రతిఫలం క్రీ.శ.70లో రోమీయులచే యెరూషలేము నాశనం చేయబడడంలో శిఖరాగ్రమునంటుకొంది. ఈ సందర్భంలో రానైయున్న ఆ నాశనమే ప్రభువు మనస్సులో ఉండియుండవచ్చు (లూకా 12:34, 35 చూడు).

[31]మనలో ప్రతి ఒక్కరు ఫలాలు ఫలించాలని దేవుని కోర్కెయైయుంది (మత్తయి 7:20; రోమా. 7:4; గలతీ. 5:22,

23; ఫిలిప్పీ. 1:11; తీతు 3:14). [32]ఆమె నడుము ఒంగిపోయిన సమస్య – ఆమె సాతానుచే బంధింపబడిందని ప్రభువు సూచించారు. శరీరములోని పౌలు ముల్లు సాతాను యొక్క దూతగా అభివర్ణించబడింది (2 కొరింథీ. 12:7) అయితే అపొస్తలుడు దయ్యము పట్టిన వాడుకాడు గదా! [33]ఇది ఆలాటి వాదాలలో అయిదవదిగా భావించబడింది. వీటిలో మొదటి రెండు "క్రీస్తు జీవితం,2లో" చర్చింపబడింది. నాల్గవది పుట్టు గుడ్డివాని సందర్భంలోనిది. ఈ సంచికలోనే అది చర్చించబడింది. [34]"క్రీస్తు జీవితం, 3లో" చూడు. [35]"యూదుల పండుగల" చార్టు చూడు. "క్రీస్తు జీవితం, 1"లో చూడు. [36]2 మెక్కబీ 10:5 "the cleansing of the sanctuary." అని దీన్ని పిలుస్తుంది. ఇది ఆలయ ప్రతిష్ఠ అని పిలువబడుతుంది. [37]యూదుల పురాణ గాథ ప్రకారం ఒకనాటి నూనె ఎనిమిది రోజులు దీపాలను వెలిగిస్తూనే ఉందట. అందువలన దీనిని దీపముల పండుగ అని కూడా పిలుస్తారు. ఎనిమిది దినముల పండుగలో – ప్రతి దినము ఒక్కొక్క దీపాన్ని వెలిగిస్తూ ఉంటారట. [38]తరువాత, పేతురు (అపొ. 3:11) తన రెండవ సువార్త ప్రకటనను చేస్తాడు. అది క్రైస్తవులకు కూడుకొనే స్థలంగా ఉన్నట్టు కన్పిస్తుంది (అపొ. 5:12 చూడు). యూదుల పారంపర్యాన్ని బట్టి సొలొమోను మంటపము సొలొమోను దేవాలయం కట్టిన నాటనుండి ఉందంటారు (అపొ. 3:11). [39]"క్రీస్తు జీవితం, 2లో" దేవాలయపు పటాన్ని చూడు. [40]"యూదులు" (యోహాను 10:24) అనే పదము యూదుల నాయకులను సూచిస్తుంది.

[41]మెస్సీయకు దానియేలు ఉపయోగించిన "మనుష్య కుమారుడు"అనే పదాన్నే ఆయన తరచుగా ఉపయోగించారు (మత్తయి 8:20; 9:6; 10:23; 12:8). ఆయన క్రీస్తని, దైవమని, దేవుని కుమారుడని చెప్పుకున్న దానిని అర్థం చేసికొనడంలో ఆయనకు కష్టం లేదు; ఆ ఒక్క నిజ కుమారునే వారు చంపబూనుకొన్నారు (యోహాను 5:18 చూడు). అయితే తానే నేరుగా క్రీస్తునని చెప్పితే ఆయనను చంపడం సులభమన్నట్టు వారు భావించారు. [42]రహస్యంగా, "క్రీస్తు" అనే బిరుదును ఆయన అంగీకరించారు (మత్తయి 16:16, 17, 20). ఇంతవరకు మన స్టడీలో యేసు క్రీస్తుగా సూచింపబడ్డారు (మార్కు 9:41; లూకా 2:11, 26; యోహాను 1:41; 4:25, 29; 9:22లను చూడు). [43]తన శత్రువులతో ప్రభువు పరోక్షంగా వ్యవహరించినందున వారితో మరణమునకు దారితీసే సంఘర్షణను తొలిగించుకొన్నారు. [44]తాను క్రీస్తయి ఉన్నట్టు అంగీకరించేలా ప్రమాణంతో ఆయనను బలవంతం చేశారు. అప్పుడు ఆయనను మరణ పాత్రుడుగా ఎంచారు (మత్తయి 26:63–68). [45]యోహాను 10:28, 29 "భ్రష్టత్వము అసాధ్యమనడానికి" కొన్ని సార్లు ఉపయోగిస్తారు. అయితే సందేశం అక్కడ అది కాదు. దేవుని సహాయము ఆయన కాపుదల యిక్కడ నొక్కి చెప్పబడింది. మానవ అభీష్టాన్ని యిది రద్దు పరచదు. అయినా ఎంతకాలం దేవుని బిడ్డ ఆయన కాపుదలలో ఉండ తీర్మానించుకున్న కాలం – ఆయన చేతిలోనుండి అట్టివానిని ఎవడు అపహరింపలేడు. [46]మనం ఆరాధించే దేవుడు ఒకప్పుడు మనలాటివాడే అని చెప్పడానికి మార్మోనులు కీర్తన. 82:6; యోహాను 10:34లను ఉపయోగిస్తారు. మనం కూడ ఆయన వంటివారమే ఔతామట. [47]"లేఖనము నిరర్థకము కానేరదుగదా" అనే 35వ వచనాన్ని అండర్‌లైన్ చేయి. దైవప్రేరేపితమైన లేఖనం తప్పిపోదని అవిశ్వాసపు లోకం నేర్చుకోవలసియుంటుంది. [48]పస్కాకు ఆయన మరణానికి వచ్చే వరకు యిది ఆయన యోరూషలేము చివరి సందర్శనం. [49]దేశ పటాన్ని చూడు. పెరయపై నోట్సు "క్రీస్తు జీనితం, 1" లో చూడు. [50]యూదయలోని బేతనియకు తిరిగి వచ్చుట (యోహాను 11). పాలస్తీనాలో యితర భాగాలను కూడా ఆయన దర్శించి యుండవచ్చు. ఎక్కువ భాగం ఆయన పెరయలో గడిపారు. నాల్గు సువార్త రచనలు ఈ పరిచర్యను గుర్తిస్తున్నాయి (మత్తయి 19:1, 2; మార్కు 10:1; యోహాను 10:40). మన ప్రాథమిక మూలం లూకాయే.

[51]బాప్తిస్మమిచ్చు యోహాను పరిచర్యకు ఈ వివరం జత చేయబడుతుంది. అతడు అద్భుతం చేయలేదు. [52]"క్రీస్తు జీవితం,1" చూడు. [53]"క్రీస్తు జీవితం, 4" చూడు. [54]హేరోదును వివరించడానికి "sly as a fox" అనే మంచి ప్రయోగం ఉంది. "ఇది మాత్రమే యేసు పలికిన తిరస్కారపు మాట" అని మెగార్వే అంటాడు. (J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* [Cincinnati: Standard Publishing Co., 1914], 710). [55]"సంపూర్ణ సిద్ధిపొందెను" అనేది "సమాప్తి" లేక "సంపూర్ణం" అనే అర్థమిచ్చు గ్రీకు పదం నుండి వచ్చింది. యేసు సిలువపై ఉన్నప్పుడు చిరక పుచ్చుకొని "సమాప్తమైనది" అని చెప్పిన మాటలలో కనిపిస్తుంది (యోహాను 19:30). "గురి" అని NASBలో చెప్పబడింది ఆయన మరణం, దానితో కూడ నెరవేర్చబడిన సమస్తాన్ని సూచిస్తుంది. [56]ఆ అరుపు మత్తయి 23:37–39లో మరలా వినిపిస్తుంది. "క్రీస్తు జీవితం, 5"లో ఈ వాక్యంపై వ్యాఖ్యానాన్ని చూడు.